ప్రజాశక్తి
శుక్రవారం 7 జులై 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

రాజధాని అమరావతిలో

ఇళ్ల నిర్మాణంపై డోలాయనం

- కోర్టు కేసులు తేలే వరకూ నిధులివ్వలేమన్న కేంద్రం
- అయోమయంలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల లబ్ధిదార్లు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధానిలో పేదల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం మొండిచేయి చూపింది. కోర్టులో కేసులు తేలేవరకు ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. కేంద్రం ప్రకటనతో ఇళ్ల నిర్మాణ వ్యవహారం అయోమయంలో చిక్కుకుంది. లబ్ధిదారులకు తమ పరిస్థితి ఏమిటన్నదీ అంతుబట్టడం లేదు.


మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో లే అవుట్

రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి ఈనెల 8న తాను శంకుస్థాపన చేస్తానని సిఎం జగన్ గతనెల 26న తుళ్లూరు మండలం వెంకటపాలెంలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈమేరకు గత నెల రోజులుగా జిల్లా అధికారులు హడావుడి చేశారు. దాదాపు నెలరోజులపాటు లబ్ధిదారులకు పట్టాల పంపిణీ జరిగింది. వారంలోగా పట్టాల పంపిణీని పూర్తి చేయాలని సిఎం జగన్ ఆదేశించినా నెల రోజుల్లో 45 వేల మందికి పట్టాలు పంపిణీ చేశారు. గతనెల 26న పట్టాల పంపిణీకి ముందే రాజధానిలో ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. ఈ మేరకు 47 వేల ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కేంద్రం అనుమతి ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇళ్ల నిర్మాణం శంకుస్థాపనకు హడావుడి చేసింది. జిల్లా అధికారులను పరుగులు పెట్టించింది. తీరా వారం క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి తాఖీదు అందింది. స్థలాల పంపిణీపై కోర్టులో కేసులు ఉన్నందున ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వలేమని, కోర్టులో కేసులు తేలిన తరువాత ఈ ఆర్థిక సంవత్సరం ముగింపులోగా ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయితేనే నిధులు ఇవ్వగలమని పేర్కొంది.

వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నించినా చివరి దశలో కార్యక్రమం మొత్తం వాయిదా పడింది. సిఎం జగన్ ఈనెల 8న రాజధాని ప్రాంతానికి రావాల్సి ఉన్నా ఆయన పర్యటనలో ఈ అంశం లేదు. దీంతో ఇళ్ల నిర్మాణం ఇప్పట్లో లేనట్టేనని అధికారులు భావిస్తున్నారు. సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్-5 జోన్‌తో పాటు గృహనిర్మాణాలకు కేటాయించిన ఎస్-3జోన్ భూముల్లో కూడా పేదలకు ఇళ స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం మొత్తం 25 లేవుట్లను ఏర్పాటు చేశారు. మొత్తం 50,793 మందికి పట్టాల పంపిణీ చేయాలని నిర్ణయించారు. వీటిల్లో 90 శాతం మందికి పట్టాలు ఇచ్చారు. మిగతా వారికి ఇంకా ఇవ్వలేదు.

ఇళ్ల నిర్మాణానికి సంబంధించి జగనన్న కాలనీల్లో మాదిరిగానే వాలంటీర్ల ద్వారా గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారులకు మూడు ఆప్షన్లు ఇచ్చారు. మొదటి

▸ 2లో



సహకారం ప్రైవేటు బాట

- 1964 చట్టానికి ప్రభుత్వం సవరణలు
- ఆందోళనలు చేపట్టిన ఉద్యోగులు

ప్రజాశక్తి-గుంటూరు

రైతులను వడ్డీ వ్యాపారుల నుండి రక్షించి, వారికి రుణసదుపాయం కల్పించటానికి ఏర్పాటైన సహకార రంగం ప్రస్తుత ప్రభుత్వ విధానాలతో క్రమంగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళుతుంది. ఈ వ్యవస్థను రైతులకు ఉపయోగపడకుండా పోయే పరిస్థితులు వస్తున్నాయి. రైతులే కాకుండా సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకూ చట్టపరమైన హక్కులు అమలు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తున్నారు. సహకార వ్యవస్థలో జరుగుతున్న సంస్కరణలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న

▸ 2లో

4 లో



మాట్లాడుతున్న ముత్యాలరావు

- సిఎం ఇచ్చిన హామీ మేరకు అందర్నీ పర్మినెంట్ చేయాలి
- యూనియన్ పల్నాడు జిల్లా మహాసభ - నూతన కమిటీ ఎన్నిక

అంత చాకిరి చేసినా జీతం అంతంతే

24 గంటలూ వైద్య సంరక్షణ

షిఫ్ట్‌ల వారీగా విధులు - జిజిహెచ్‌లో నూతన ఒరవడికి శ్రీకారం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) సూపరింటెండెంట్‌గా డాక్టర్ కిరణ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. ఆరు రోజులుగా క్యాజువాల్టి విభాగాన్ని పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేస్తూ మార్పులు తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా గురువారం ఆర్ఎంఒలతో సమావేశమయ్యారు. క్యాజువాల్టిలో 24 గంటలు ఆర్ఎంలు ఉండాల్సిన అవసరం ఉందని, ఇందుకు అనుగుణంగా షిఫ్ట్‌ల వారీగా ముగ్గురు ఆర్ఎంఒలు విధుల్లో ఉండి రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు. సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. నర్సింగ్ సూపరింటెండెంట్‌లు బాధ్యతగా వ్యవహరించాలని, నర్సింగ్ సిబ్బంది విధుల విషయంలనూ బాధ్యత తీసుకోవాలని చెప్పారు. అజమాయిషీ లోపం కనిపిస్తోందని, అందువల్ల గ్రేడ్-2లో ఉన్న ముగ్గురు నర్సింగ్ సూపరింటెండెంట్లు షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆల్ట్రా సౌండ్ గది వద్ద అస్తవ్యస్తంగా ఉండటాన్ని

▸ 2లో



యువతి మృతదేహంతో భారీ ధర్నా

- పేరేచర్ల జంక్షన్లో మృతురాలు సంధ్య కుంటుబీకులు, బంధువుల ఆందోళన
- హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్
- విధులకు ఆటంకం కలిగించారని పలువురిపై కేసు

3 లో

భారాలను రద్దు చేయకుంటే

మరో విద్యుత్ ఉద్యమం

రిలే దీక్షల్లో నాయకులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోకుంటే 2000 సంవత్సరంలో చేసిన తరహాలో మరో విద్యుత్ పోరాటం చేపడతామని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ పల్నాడు జిల్లా కన్వీనర్ డి.శివకుమారి హెచ్చరించారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా నరసరావుపేటలోని స్టేషన్ రోడ్డులోని గాంధీ పార్క్ ఎదుట పౌరసంక్షేమ సంఘం బుధవారం చేపట్టిన రిలేదీక్షలు రెండో రోజుకు చేరాయి. గురువారం దీక్షలను టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ

▸ 2లో

దీక్షల్లో నాయకులు





ఉన్నత శ్రేణి 'నాక్' ర్యాంకింగ్ ను సాధించాలి: విసి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మెరుగైన ఉన్నత శ్రేణి "నాక్" ర్యాంకింగ్ ను సాధించేలా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ సిబ్బంది కృషి చేయాలని విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ పేర్కొన్నారు. బోధన- బోధనేతర సిబ్బంది సమిష్టి కృషితో నే విశేష ఫలితాలు వస్తాయని సూచించారు. 'నాక్" గుర్తింపు కోసం విశ్వవిద్యాలయం సంసిద్ధమవుతున్న తరుణంలో గురువారం విశ్వవిద్యాలయం లోని డైక్ మెన్ ఆడిటోరియంలో బోధన-బోధనేతర సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. మెరుగైన ఫలితాల కోసం సెల్ఫ్ స్టడీ నివేదికలను సమర్పించాలని విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ తెలియజేశారు. సమావేశంలో విశ్వ విద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి,విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, విశ్వవిద్యాలయ కళాశాలల ప్రాచార్యులు, వివిధ విభాగాల ఆచార్యులు, బోధన-బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



'టిడిపిలోనే మహిళకు రక్షణ'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ ఉంటుందని ఆపార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం తన కార్యాలయంలో తెలుగు మహిళలతో ఆయన సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకలు సింహాద్రి కనకాచారి అధ్యక్షత వహించారు.రవీంద్ర మాట్లాడుతూ టిడిపి మ్యానిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారంటీ"లో మహిళలకు మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లాలని సూచించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, అలానే తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15,000 రూపాయలు వస్తాయి అని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సీలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. కనకాచారి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు మహిళలకు ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. ఈ సమావేశంలో దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి, ఘంటా మౌళిక, లామ్ నవమి,శోభారాణి, శివజ్యోతి,ప్రమీల, మీనాక్షి, దొంత సుశీల, లంక మాధవి, కరీమున్నీసా, విజయలక్ష్మి, బుజ్జి, రమాదేవి పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

నిందితుల్లో మరో మైనర్ యువకుడు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరు సంజీవయ్య నగర్‌లో గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురిని పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అరండల్‌పేటలో డిఎస్‌పి బి. ఉమామహేశ్వరరెడ్డి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడిం చారు. గుంటూరు సంజీవయ్య నగర్‌కు చెందిన పొత్తూరి యశ్వంత్ (19), తెనాలి సుల్తాన్‌పేటకు చెందిన తమ్మిశెట్టి వినోద్(19) వద్ద నుంచి కిలో 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు మరో మైనర్ నిందితుడు కూడా ఉన్నట్టు డిఎస్‌పి తెలిపారు. గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడి చేయగా ముగ్గురు పట్టుబడ్డారని తెలిపారు. సిఐ రామానాయక్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ టి.నాగరాజ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దళితులపై దాడులు హేయం : విక్టర్ ప్రసాద్

దళిత యువకుడు సజీవ దహనంపై విచారణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా గుత్తికొండ ప్రాంతంలో తొమ్మిది రోజులు కిందట గ్రామానికి చెందిన దళిత యువకుడు దార్ల సాంబశివరావు సజీవ దహనం చేసి హత్య చేయడం పట్ల రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాన్ని ఆయన గురువారం పరామర్శించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఘటనకు సంబంధించిన వివరాలను బాధిత కుటుంబాలను అడిగి తెలుసుకుని, పోలీసులు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. నిందితులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం అందేలా చూస్తామని, ఈ ఘటన పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని, బాధిత కుటుంబ సభ్యులు, ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. అక్కడి నుంచి కారంపూడి చేరుకున్న ఎస్సీ కమీషన్ చైర్మన్ గ్రామంలో ఆక్రమణకు గురైన స్మశాన వాటిక ప్రాంతాన్ని పరిశీలించారు. జరిగిన ఘటన పై బాధితులు, జిల్లా అధికారులతో మాట్లాడి, దళితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఆక్రమణకు గురైన స్మశాన వాటిక ప్రాంతంలో నిర్మించిన గోడలను ప్రొక్లైన్ ద్వారా చైర్మన్, రెవెన్యూ డివిజన్ అధికారి, తహశీల్దార్ సమక్షంలో తొలగించారు

అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో పర్యటించిన ఆయన డాక్టర్. బి.ఆర్. అంబెద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పల్నాడు జిల్లా పర్యటన పై మీడియా తో మాట్లాడుతూ ఆధునిక కాలంలో కూడా దళితుల పై దాడులు కొనసాగడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, బాధ్యులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఓబుల నాయుడు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి దుర్గా బాయి,గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి అద్దయ్య, తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మీడియాతోమాట్లాడుతున్న విక్టర్ ప్రసాద్

సహకారం ప్రైవేటు బాట

(మొదటి పేజీ తరువాయి)


సమస్యలపై అన్ని సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి గతనెల 17 నుండి దశల వారీగా ఆందోళనలు చేస్తున్నాయి. ఈ ఆందోళనల్లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. తక్షణమే ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించి, ప్రైవేటీకరణ విధానాలు అపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సంఘాలు హెచ్చరిస్తు న్నాయి.

గుంటూరు జిల్లాలో 167 సహకార సంఘాలు ఉన్నాయి. వీటిల్లో సుమారు 450 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రైవేటీకరణ విధానాలతోపాటు, ఉద్యోగులు వారి వేతన సమస్యలు, ఇతర సర్వీసు సమస్యలపైనా ఆందోళనలు చేపట్టారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (పిఎస్‌సిఎస్) 50 శాతం వాటాలను ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 1964 చట్టానికి ఇటీవల సవరణ చేశారు. దీంతో సహకార సంఘాల మనుగడపై అటు ఉద్యోగులు, రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. షేర్ క్యాపిటల్ రూపంలో ప్రైవేటు వ్యక్తులకు అధిక లాభాలు వెళ్లిపోతాయి. ఇదే గనుక అమలైతే గ్రామాల్లో రైతులకు కాస్తోకూస్తో ఆధారంగా ఉన్న పిఎస్‌సిఎస్‌లపై ప్రైవేటు వ్యక్తుల పెత్తనం పెరుగుతుంది. అంతిమంగా వాటి లక్ష్యం నీరుగారే ప్రమాదం ఉంది. కొన ఊపిరితో ఉన్న సహకార సంఘాలు పూర్తిగా నిర్వీర్యం అవుతాయి. ఈ నేపథ్యంలో చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని మొదటి డిమాండ్‌తో ఉద్యోగ సంఘాలు పోరాడుతున్నాయి.

గత రెండేళ్లుగా సంఘాలు రైతులకు ఇచ్చే దీర్ఘకాలిక రుణాలపై రైతులు చెల్లించాల్సిన షేర్ ధనం విలువను 5 శాతం నుంచి 10 శాతానికి పెంచారు. దీంతో ఇప్పటి దాకా రూ.10 వేలకు రూ.500లు షేర్ ధనం చెల్లిస్తున్న రైతులు ఇప్పుడు రూ.వెయ్యి చెల్లిస్తున్నారు. రైతులకు రూ.10 వేలు రుణంలో రూ.9 వేలే చేతికిస్తున్నారు. రూ. వెయ్యిని షేర్‌ధనం కింద మినహాయిస్తున్నారు. అయితే వడ్డీ మాత్రం రూ.10 వేలకు రైతులు చెల్లిస్తున్నారు.

ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలి

ఎం.వెంకటేశ్వరరావు, జెఎసి నాయకులు



ప్రభుత్వం సహకార సంఘాలను నిర్వీర్యం చేయటానికి చేపడుతున్న సంస్కరణలు విడనాడాలి. ఉద్యోగులు ఒక సంఘం నుండి మరొక సంఘానికి బదిలీ అయినప్పుడు బదిలీ అయిన సంఘంలో లాభనష్టంతో సంబంధం లేకుండా ఉద్యోగులకు వేతనం ఇచ్చే విధంగా భద్రత కల్పించాలి. ఈనెల 17న చలో విజయవాడ నిర్వహించనున్నాం. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

జెఎసి నాయకులు జి.శ్రీనివాసరావు



2009లో జూన్ 22న 151న జిఒలో ప్రతి ఐదేళ్లకూ వేతన సవరణ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ 2016 వరకూ అమలు చేయనేలేదు. అనేక వినతులు ఇచ్చాం.ఆందోళనలు చేశాము. దీంతో ప్రభుత్వం హెచ్‌ఆర్ పాలసీ కమిటీ వేశారు. కమిటీ నివేదిక ప్రకారం 2019లో జిఒ 36 ఇచ్చారు. జిఒ అమలు కోసం ప్రభుత్వానికి ఎన్ని వినతులు ఇచ్చినా అమలు చేయకుండా, మళ్లీ జిఒ 90 విడుదల చేశారు. ఈజిఒను కూడా అన్ని పిఎసిఎస్‌లలో అమలు చేయట్లేదు. ఈ నేపథ్యంలో జెఎసిగా ఏర్పడి ఆందోళనలు చేస్తున్నాము. ప్రభుత్వం స్పందించే వరకూ ఆందోళన కొనసాగిస్తాము. 1964న సహకార చట్టం సవరణను తక్షణమే ఉపసంహరించుకోవాలి.

జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-విలేకర్ల యంత్రాంగం



గుంటూరు నగరంలోని హిందూ కాలేజీ సెంటర్లో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు కార్యక్రమంలో మాజీ డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎం.ఎల్.సి. చంద్రగిరి ఏసురత్నం,గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా, మద్దాలి గిరి, డిప్యూటీ మేయర్ డైమొండ్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దేవానంద్, వైసిపినాయకులు మాదా రాధ, మాదిగ సేవా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ఆధ్వర్యంలోటిడిపి నాయకులు కూడా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళి అర్పించారు. గుంటూరు భీమ్‌భారత్ సంఘం కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ చిత్ర పటానికి భీమ్‌భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తదితరులు నివాళులర్పించారు. తెనాలిలో స్థానిక ఐతానగర్ లింగారావు కూడలిలోని ఆయన విగ్రహానికి జగజ్జీవన్‌రామ్ యూత్ నాయకులు అత్తోట శరత్‌బాబు నివాళులర్పించారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన జగజ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు టి.హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగింది. మంగళగిరి, ఫిరంగిపురంలో నివాళులర్పించారు. పల్నాడు జిల్లాలో వినుకొండ, నరసరావుపేటలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నియోజకవర్గ భాద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు నివాళులర్పించారు. దాచేపల్లి, అమరావతిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావులు పూల మాలలతో ఘన నివాళులర్పించారు.

24 గంటలూ వైద్య సంరక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఆయన గమనించారు. రెండు మిషన్‌లలో ఒక మిషన్ పని చేయడం లేదని సిబ్బంది చెప్పడంతో వెంటనే బయోమెడికల్ ఇంజినీరును పిలిపించి మమ్మతులు చేయించారు. మహిళలు, పురుషులకు వేర్వేరు స్కాన్‌లు తీసేవిధంగా ఉండాలన్నారు. ఆసుపత్రి పరిశుభ్రతకు, ఐసియు, క్యాజువాల్టీలలో ఇన్ఫెక్షన్ రాకుండా ఉండేందుకు షిఫ్టల వారిగా ముగ్గురు ఉండేటట్లు నియమించాలని ఆదేశిం చారు. ల్యాబ్ 24 గంటల పాటు పని చేయడం లేదని గుర్తించి అక్కడ 24 గంటల పాటు బయో కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్లను విధుల్లో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు.

మరో విద్యుత్ ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

అరవిందబాబు, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ ప్రారంభించారు. దీక్షాపరులకు పూలమాలలేశారు. శివకుమారి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గిస్తామని ఉద్వేగంతో మాట్లాడిన జగన్మోహన్‌రెడ్డి 3 సార్లు పెంచడమే కాకుండా సర్దుబాటు ఛార్జీలంటూ ప్రజలపై రూ.వందల కోట్ల భారాలు మోపారన్నారు. స్మార్ట్ మీటర్ల పేరిట కొత్త దోపిడీకి తెరతీశారని, వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపును శ్రీకాకుళం నుండి ప్రారంభించిందని విమర్శించారు. మోటార్లకు మీటర్ల ప్రక్రియ ఆగాలంటే ఎక్కడికక్కడ ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మోటార్లకు మీటర్లు బిగింపు ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని ప్రభుత్వం చెబుతున్న మాటలలో వాస్తవం లేదన్నారు. దీక్షల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిమ్ మైనార్టీ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు పి.పూర్ణచంద్రరావు, కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు, నరసరావుపేట మండల అధ్యక్షులు కె.ఆంజనేయులు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జి.జాన్‌పాల్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



దీక్షల్లో మాట్లాడుతున్న డి.శివకుమారి

ఇళ్ల నిర్మాణంపై డోలాయనం

(మొదటి పేజీ తరువాయి)

ఆప్షన్‌లో సొంతంగా ఇల్లు కట్టుకుంటే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో విడతల వారీగా రూ.1.80 లక్షలు జమచేస్తారు. రెండో ఆప్షన్‌గా ఇంటి నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్ అందించడంతో పాటు కూలీల ఖర్చును బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. మూడో ఆప్షన్‌గా ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వడంగా పేర్కొన్నారు. అయితే దాదాపు 70 శాతం మంది లబ్ధిదారులు మూడో ఆప్షన్‌కు మొగ్గుచూపారు. ప్రభుత్వం నిర్ధేశించిన సొమ్ముకు ఇళ్ల నిర్మాణం సాధ్యం కాదని, పునాదులకే ఎక్కువ ఖర్చు అవుతుందని అందువల్ల ప్రభుత్వమే ఇళ్లనిర్మాణం చేపట్టాలని మూడో అప్షన్ వైపు ఆసక్తి కనబర్చారు.

తీరా ఇళ్ల నిర్మాణం జరగడంలేదని తెలిసి లబ్ధిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అంతేగాక ఇళ్ల నిర్మాణానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిందా? అని హైకోర్టు ప్రశ్నించింది. ఇందుకు ప్రభుత్వ న్యాయవాదుల నుంచి స్పష్టమైన సమాధానం రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేస్తూ కేసును హైకోర్టు ఈనెల 11కు వాయిదా వేసింది.

యువతి మృతదేహంతో భారీ ధర్నా

- పేరేచర్ల జంక్షన్లో మృతురాలు సంధ్య కుటుంబీకులు, బంధువుల ఆందోళన
- హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్
- విధులకు ఆటంకం కలిగించారని పలువురిపై కేసు

ప్రజాశక్తి- మేడికొండూరు

బాలిక మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మృతురాలి కుటుంబీకులు, బంధువులు ఆందోళనకు దిగారు. యువతి మృతదేహంతో మండలంలోని పేరేచర్ల జంక్షన్లో గురువారం ధర్నా చేశారు. పేరేచర్లలోని తెల్లక్వారీ కాలనీకి చెందిన తమ్మిశెట్టి సంధ్య (17) గుంటూరు రూరల్ మండలం పులకలూరు శివారులోని 10 నంబర్ క్వారీ వద్ద బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం పోలీసులు.. మృతురాలి కుటుంబీకులకు గురువారం అందించారు. దీంతో ఆ మృతదేహాన్ని ట్రాక్టర్పై పేరేచర్ల జంక్షన్కు తెచ్చిన బంధువులు 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ బైఠాయించారు. గుంటూరు, హైదరాబాద్, కర్నూలు వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇదే కావడంతో ఐదు కిలోమీటర్ల వరకూ వాహనాలు భారీగా నిలిచాయి. సమాచారం తెలుసుకున్న సౌత్ డీఎస్పీ మెహబూబ్‌బాషా, నల్లపాడు సిఐ శ్రీనివాసరావు ధర్నా వద్దకు చేరుకున్నారు. న్యాయం చేస్తామని హామీనివ్వడంతో ఆందోళన ముగిసింది. మేడికొండూరు పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఎఎస్ఐ విధులను ఆటంకపరిచారని కేసు

ఇదిలా ఉండగా ఎఎస్ఐ శ్రీనివాసరాజు విధులకు ఆందోళనకారులు ఆటంకం కలిగించారంటూ కొందరిపై కేసు నమోదైంది. ఎఎస్ఐ ఫిర్యాదు చేయగా ఎస్‌హెచ్ఒ కె.వాసు కేసు నమోదు చేశారు. ఆందోళన కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడి పెద్దఎత్తున వాహనాలు నిలిచాయని, 108, ప్రైవేటు అంబులెన్సులు కూడా వెళ్లకుండా అడ్డుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంబులెన్స్‌లకు దారివ్వాలని, అందులోని రోగులు ఇబ్బంది పడుతున్నారని, ఇతర వహనాల్లోని చిన్నపిల్లలూ ఇబ్బంది పడుతున్నారని ఎఎస్ఐ శ్రీనివాసరాజు చెప్పినా వినకుండా ఆయనపైనే దురుసుగా ప్రవర్తించి బూతులు తిట్టారని పేర్కొన్నారు. ఎఎస్ఐను పక్కను నెట్టేయడంతోపాటు ఇతర పోలీసుల పట్లా దురుసుగా ప్రవర్తించి విధులను ఆటంకపరిచారని పేర్కొన్నారు. ఈ కారణంగా తమ్మిశెట్టి బెంజిమెన్, తమ్మిశెట్టి రాజు, తిరుపతి బాలయ్య, వేముల దావీదు, తమ్మిశెట్టి వెంకటస్వామి, తమ్మిశెట్టి రాములు, మరికొంతమందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగించేలా ఇలాంటి ఘటనలు పునరావృతమైతే వారిపట్లా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్ఒ హెచ్చరించారు.


ట్రాక్టర్ ట్రక్కులో మృతదేహాన్ని ఉంచి ధర్నా చేస్తున్న మృతురాలు సంధ్య బంధువులు


కాటన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అవగాహన సభ్యులు

చిరస్మరణీయుడు సర్ ఆర్థర్ కాటన్

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశ బంధువుగా చిరస్మరణీయుడైన కాటన్ గోదావరివాసులకు బంగారుపంటల్ని ఇచ్చిన జలబ్రహ్మగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతారని అవగాహన సభ్యులు అన్నారు. గురువారం అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో సర్ ఆర్థర్ కాటన్ వర్థంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు పి.ఘనశ్యామచార్యులు మాట్లాడుతూ గోదావరి ప్రాంత వాసుల దీనావస్థ కళ్లారా చూసి మానవతా ధృకృథంతో ఆచరణకు ఉపక్రమించి వృథాగా పోతున్న నీటినీ ప్రవహించే బంగారంగా మార్చిన కాటన్ ముందుచూపు గొప్పదన్నారు. కాటన్ గొప్ప మానవతావాది అని, ఆయన చేసిన సేవలకు గుర్తుగా రైతులంతా కలిసి ఆయన విగ్రహాన్ని గోదావరి గట్టున ఒక గ్రామంలో ఏర్పాటు చేశారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో ఏపీ లాయర్స్ ఫోరం కన్వీనర్ అవదానుల హరి, మేథావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి, అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి తదితరులున్నారు.

రేషన్ బియ్యం.. మళ్లీ స్వాధీనం

ప్రత్తిపాడు వరగానిలో అక్రమ నిల్వల గుర్తింపు - ఇద్దరిపై కేసులు


స్వాధీనం చేసుకున్న బియ్యం వద్ద పోలీసులు, నిందితుడు


వరగానిలో పట్టుబడిన బియ్యం, నిందితుడు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని జెట్టిమిట్ట బజారులోని ధూపాటి సుబ్బారావు ఇంట్లో నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు గురువారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వనవర్తి యేసయ్య అనే వ్యక్తి వీటిని సేకరించి 44 సంచుల్లో నిల్వ ఉంచారని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. యేసయ్యను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా రేషన్ మాఫియా కనుసన్నల్లో కొంతమంది ఉప్పు, ముగ్గు అమ్మకం పేరుతో రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారని, వాటిని రేషన్ మాఫీ నల్లబజారుకు తరలిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి వారిని ఎంతో మంఇని రేషన్ మాఫియా గ్రామాల వారీగా పంపించి కార్డుదారుల వద్ద నుండి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం రాత్రి కూడా మండలంలోని రావిపాటివారిపాలెంలోనూ అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాం పట్టుబడిన విషయం తెలిసిందే.

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని వరగానిలో అక్రమంగా నిల్వ ఉంచిన 29 మూటల రేషన్ బియ్యాన్ని పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. నాగులపాడుకు చెందిన డి.కోటయ్య అనే వ్యక్తి వరగానిలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని ఈ బియ్యం నిల్వ చేసినట్టుగా సమాచారం రావడంతో తనిఖీ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 44,367
మిర్చి ఎగుమతి	: 46,698
మిర్చి నిల్వ	: 14,519

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,500 - 24,000
నెం.5	11,200 - 22,000
273	16,000 - 21,700
341	10,000 - 23,500
సూపర్ 10	13,000 - 19,500
నాన్ ఎసి	
తేజ	9,500 - 24,900
బడిగి	10,000 - 26,000
దేవనూరు డీలక్స్	20,000 - 24,300
తాలుకాయలు	5,000 - 14,000
ఎసి	
334	12,000 - 23,000
నెం.5	17,000 - 20,500
273	20,000 - 20,000
341	10,000 - 23,500
4884	10,000 - 20,000
తేజ	11,500 - 25,000
బడిగి	17,000 - 20,000
దేవనూరు డీలక్స్	18,000 - 23,000
తాలుకాయలు	8,000 -13,500

CHANGE OF NAME

I, **KESARI AJAY KALYAN CHAKRAVARTHY REDDY** (Old Name) S/o. Kesari Venkata Reddy, R/o. Door No.1-132, Patchalatadiparru Village, Ponnur Mandal, Guntur District, Andhra Pradesh -522316, have changed my name to **KESARI AJAY KALYAN CHAKRAVARTHI REDDY**. Hereafter my name is known as **KESARI AJAY KALYAN CHAKRAVARTHI REDDY.**

CHANGE OF NAME

I, KOTHA RAJESWARI DEVI, W/o Kotha Srinivasa Rao, residing at D.No. 15-155/3, Nemilireddy Bazar, Piduguralla Post & Mandal - 522413. I have changed my name to new name **KOTHA LAKSHMI RAJESWARI DEVI.** Hence forth I will be known as new name **KOTHA LAKSHMI RAJESWARI DEVI.**

TENALI MUNICIPALITY

E-Procurement. Short & Recall Tender Notice

EPTC NIT No. 09/2023-24 GGMPGRANT & Re-Call NIT No. 16,19,23,24,/2022-23/GGMP, 15th FC, General Fund & 03,08/2023-24/General fund Online tenders are hereby invited from the contractors/contracting agencies for no.of Works : 40 for the amount of Rupees in Est amount. Rs.301.32 Lakhs. The tender document is available for download from Dt.07-07-2023 (4.00 pm) onwards and last date for bid submission is 14-07-2023 (4.30 am) through Further details can be seen at 'e' procurement market place i.e., "www.apeprocurement.gov.in".

Sd// M.Jaswantha Rao,
Commissioner, Tenali Municipality

మహారాజశ్రీ తెనాలి 1st
అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.1020/2022

బిట్వీన్
Gollapalli Yugandhar ...వాది
ఎదిరి
Avvaru @ Pulipati Durga Devi ... ప్రతివాది
To,
Avvaru @ Pulipati DurgaDevi, W/o Bhaskara Rao, Sreenivasam, Door No. 21-3, Flat No. 402, Pulipati vari Veedhi, Ramalingeswarapet, Tenali.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 25-7-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 25-7-2023

పొన్నం విజయకుమార్,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : 94402 50080

నోటీసు
ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
HM OP No : 154/2022

గద్దమడుగు శ్రీనివాసరావు ...పిటిషనరు
వర్సెస్
గద్దమడుగు భవాని ....రెస్పాండెంట్

To
గద్దమడుగు భవాని
భర్త గద్దమడుగు శ్రీనివాసరావు,
తండ్రి దుగ్గెమడుగు శ్రీనివాసరెడ్డి
శ్రీ లక్ష్మీనరసింహ రజక కాలనీ,
6వవార్డు, డోర్ నెంబర్ 231, పోలిరెడ్డి పాలెం,
చిలకలూరిపేట టౌన్ మరియు మండలం,
పల్నాడు జిల్లా.

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన పిటిషనరు పై తెలిపిన నంబరు కేసునందున మీ నుండి విడాకులు కోరుచూ వ్యాజ్యము దాఖలు చేసి ఉన్నాడు సదరు కేసు పై తెలిపిన కోర్టు వారి ఎదుట మీ నోటీసు నిమిత్తం తేదీ 12-07-2023 కి వాయిదా అయి ఉన్నది ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన తేదీన ఉదయం 10:30 కి హాజరు పడి మనవి చేసుకొనవలసింది లేని ఎడల మీ పరోక్షమందు పై పిటిషన్ను తీర్మానించెదరు అని తెలియ పరచుకున్నాము

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 06-07-2023
ఇట్లు
అడ్డగబొట్టు సుధాకరరావు
పిటిషనర్ తరపు అడ్వకేట్
ఒంగోలు
Cell : 9949428780

అంత చాకిరి చేసినా జీతం అంతంతే

- పనిముట్లు ఇవ్వకుండానే పారిశుధ్య కార్మికులతో పనులు
- జనాభా పెరిగిన నేపథ్యంలో తీవ్ర పని భారం
- సిఎం ఇచ్చిన హామీ మేరకు అందర్నీ పర్మినెంట్ చేయాలి
- యూనియన్ పల్నాడు జిల్లా మహాసభ - నూతన కమిటీ ఎన్నిక



సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న బి.ముత్యాలరావు తదితరులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ముత్యాలరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ పల్నాడు జిల్లా ప్రథమ మహాసభ స్థానిక పుతుంబాక భవన్‌లో గురువారం నిర్వహించారు. తొలుత సిఐటియు జెండాను ముఖ్యఅతిథిగా హాజరైన ముత్యాలరావు ఆవిష్కరించగా అనంతరం నిర్వహించిన సభకు అధ్యక్షవర్గంగా వి.చంద్రకళ, మల్లయ్య వ్యవహరించారు. ముత్యాలరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహించేందుకు అవసరమైన పనిముట్లు, గంపలు, పారలు, చీపుర్లను ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో విధులను నిర్వహించడం కష్టంగా ఉన్నదని అన్నారు. పట్టణ జనాభా కనుగుణంగా తగినంత మంది కార్మికులను ప్రభుత్వం నియమించకుండా ఉన్న కార్మికులతోనే చేయించడంతో కార్మికులకు పని భారం పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. ఇంత చాకిరి చేసినా రిటైర్మెంట్ అయిన తర్వాత వారికి ఎటువంటి బెనిఫిట్స్ అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ కరోనా లాక్‌డౌన్ కాలంలో విధులను నిర్వహిస్తూ చనిపోయిన వారి కుటుంబానికి ప్రభుత్వం ఇస్తానన్న రూ.50 లక్షల పరిహారం ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. కార్మికుల కాళ్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కడిగినంత మాత్రాన వారి జీవితాలు బాగుపడవని, శ్రమకు తగిన విధంగా జీతాలు ఇవ్వాలని అన్నారు. యూనియన్ జిల్లా గౌరవాఅధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వంగిపరపు చంద్రకళ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

నూతన కమిటీ ఎన్నిక

15 మందితో నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్ష, కార్యదర్శులుగా వి.చంద్రకళ, సాల్మన్, ఉపాధ్యక్షులుగా సీతారామయ్య, మల్లయ్య, సహాయ కార్యదర్శులు రమణ, వెంకయ్య, కోశాధికారిగా నవీన్ ఎన్నికయ్యారు. సిఐటియు నాయకులు రొంపిచర్ల పురుషోత్తం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.శివయ్య, కె.జకరయ్య, జి.శ్రీను, డి.ఆంజనేయులు, ఎస్.చిరంజీవి పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యానికి రూ.2 లక్షల జరిమానా

ప్రమాదానికి గురైన బస్సు పర్మిట్ రద్దు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలకు చెందిన బస్సు విద్యార్థులను తీసుకొస్తూ మండలంలోని పమిడిమర్రులో బుధవారం ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ప్రమాదానికి పాఠశాల యాజమాన్యం బస్సుల నిర్వహణ పట్ల తగిన శ్రద్ధ చూపించక పోవడం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణాలుగా విచారణలో వెల్లడైనట్లు జిల్లా రవాణా శాఖ అధికారి కె.టి పరందామరెడ్డి గురువారం తెలిపారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యానికి రూ.2 లక్షల జరిమానా విధించడంతోపాటు బస్సు పర్మిట్‌ను రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. బస్సు డ్రైవర్‌పై స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసేలా ఆదేశాలిచ్చామన్నారు. పాఠశాల బస్సుల ప్రమాదాల నివారణకు తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. విద్యాసంస్థల యాజమాన్యం బస్సుల విషయంలో అత్యంత శ్రద్ధ వహించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



శ్మశాన భూమిలో నిర్మాణం కూల్చివేత

ప్రజాశక్తి - కారెంపూడి

ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా చేపట్టిన నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేయించారు. మండల కేంద్రమైన కారెంపూడిలోని దాచేపల్లి రహదారిలోని సర్వేనంబర్ 2009-2బి1లో 1.62 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా దీన్ని శ్మశాన స్థలంగా ఎస్సీలు ఉపయోగించుకుంటున్నారు. ఈ మొత్తం భూమిలో 45 సెంట్లను గ్రామానికి చెందిన అన్నపరెడ్డి రాము ఆక్రమించడంతపాటు ఆ స్థలం చుట్టూ రెండ్రోజుల కిందట రాత్రికిరాత్రే ప్రహరీ నిర్మాణం చేపట్టారు. అయితే ఇప్పటికే శ్మశాన భూమి చాలక ఇబ్బందులు పడుతుంటే మళ్లీ ఆక్రమణ ఏమిటంటూ స్థానిక ఎస్సీలు దీనిపై అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ స్థలాన్ని తహశీల్దార్ శ్రీనివాసయాదవ్, సర్వేయర్ సులేమాన్, విఆర్‌ఒ కృష్ణప్రసాద్ గురువారం పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో నిర్మించిన ప్రహరీని తొలగించాలని ఆదేశించారు. పొక్లెయినర్‌ను పిలిపించి గోడను కూలగొట్టించారు. పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి హద్దులు నిర్ణయించే వరకూ నిర్మాణాలేమీ చేపట్టొద్దని చెప్పారు. ఇక్కడున్న ప్రభుత్వ భూమి మొత్తాన్ని శ్మశానంగా కేటాయించాలని ఎస్సీలు కోరారు.

నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శిగా నాగలక్ష్మి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన మొగలిపువ్వు నాగలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు ధ్రువపత్రాన్ని స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అరవిందబాబుకు నాగలక్ష్మి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. నాగలక్ష్మిని జిల్లా మహిళ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది దాసరి ఉదయశ్రీ, నియోజకవర్గ అధ్యక్షురాలు జల్లిపల్లి శేషమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పులిమి రామిరెడ్డి అభినందించారు.





యాజమాన్యం మొండివైఖరి వీడకుంటే సమ్మె

16వ రోజుకు నికో ఆగ్రో ఆయిల్ కంపెనీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి- మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల నికో ఆగ్రో ఆయిల్ కంపెనీ వద్ద కార్మికుల చేస్తున్న నిరసన గురువారం 16వ రోజుకు చేరింది. తమ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి ముందుకు రాకపోవడంతో కార్మికులు నిరసనను కొనసాగిస్తున్నారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్ఎం బాష మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మికులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించే వరకూ ఉద్యమిస్తామని చెప్పారు. యాజమాన్యం మొండివైఖరిని విడనాడకుంటే సమ్మెకూ వెనకాడబోమన్నారు. నిరసనలో శ్రీనివాస్‌రెడ్డి, మీరాసాహెబ్, బాబు, వెంకటేశ్వర్లు, షేక్ బాజీ షరీఫ్ పాల్గొన్నారు.



ముంపు రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి : రైతు సంఘం

ప్రజాశక్తి-తెనాలి

భారీ వర్షానికి ముంపుకు గురైన పంట పొలాలను రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి గురువారం పరిశీలించారు. తెనాలి మండలంలోని కంచర్లపాలెం, సనోమసుందరపాలెం, ఐతానగర్, తేలప్రోలు ప్రాంతాల్లో ముంపుకు గురైన పొలాల రైతులతో మాట్లాడారు. అనంతరం సాంబిరెడ్డి మాట్లాడుతూ పొలాలు ముంపునకు ఇరిగేషన్, డ్రెయినేజ్ అధికారులే కారణమన్నారు. సకాలంలో పంటకాల్వలు పూడికతీయకపోవటంతో నీరు పొలాల్లోకి చేరిందని, ఫలితంగా రైతులు నష్టపోయారని చెప్పారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.8 నుంచి రూ.10వేల వరకు పెట్టుబడులు పెట్టారని, వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.

కార్మికులు లౌకికతత్వం, ఐకమత్యంతో పోరాడాలి

ప్రజాశక్తి - మేడికొండూరు



కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణకాంత్

కార్మికులు లౌకిక స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) జిల్లా కన్వీనర్ కృష్ణకాంత్ అన్నారు. మండలంలోని పేరేచర్లలో కార్మికులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి తన పాలనలోని లోపాలను విమర్శిస్తున్న వారిపై అనేక రూపాల్లో కేసులు, వేధింపులకు పాల్పడుతోందని, సమస్యలపై ప్రజల దృష్టిని మరల్చడానికి, తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రజల మధ్య మత చిచ్చు పెడుతోందని విమర్శించారు. ఏడాదికి రూ.16 లక్షల కోట్లను ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తూ రూ.12 లక్షల కోట్లను కార్పొరేట్ శక్తులకు రాయితీలు, రుణ మాఫీలు చేస్తోందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చి నిర్వీర్యం చేయబూనుకుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలు, కార్మికులు బిజెపి చేస్తున్న విద్వేష ప్రచారాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, లైకిక, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు, భారాలకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్ఎం బాషా, నికు ఆగ్రో ఆయిల్ కంపెనీ కార్మికుల సంఘం నాయకులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విలీనంతో వెలవెల

మూడు తరగతులకూ ఒకే ఉపాధ్యాయుడు

నాడు 100 మంది విద్యార్థులతో కళకళలాడిన గనికపూడి ఎంపియుపిఎస్ పాఠశాల నేడు విలీనంతో 25 మంది విద్యార్థులతో విలవిల్లాడుతుంది. దూరాభారంతో కొంత మంది, ప్రభుత్వం ఎప్పుడు ఏ మార్పులు చేపడుతుందోనని మరికొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను అమ్మఒడికి తోడు మరికొంత సొమ్ముతో దగ్గరలోనున్న ప్రైవేటు స్కూళ్లకు తరలించారు. ప్రస్తుతం తరగతుల వారీగా విద్యార్థుల సంఖ్య 1వ తరగతి : 1, రెండవ తరగతి : 4, మూడవ :2, నాల్గవ : 8 ఐదవ : 10





ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఒకప్పుడు 100కు పైగా విద్యార్థులతో కళకళలాడిన పాఠశాలలు నేడు ప్రభుత్వం తీసుకున్న విలీనం నిర్ణయం నెలవేల పోతున్నాయి. ప్రతిపాడు మండల పరిధిలోని గనికపూడి ఎంపియుపిఎస్ పాటశాలలో నాడు-నేడు అభివృద్ధిలో భాగంగా పాఠశాలకు రూ. 18 లక్షలు మరియు ప్రహరీ గోడకు రూ.7 లక్షల అభివృద్ధి పనులు చేశారు. ఈలోపే మూడు కిలోమీటర్ల లోపు ఉన్న పాఠశాలను జిల్లా పరిషత్ పాఠశాలకు విలీనం చేస్తూ జీవో జారీ అయ్యింది. దీంతో ఆ పాఠశాలలో ఉన్న ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల విద్యార్థులు 46 మంది జిల్లా పరిషత్ పాఠశాలకు మరియు ఐదవ తరగతి చదువుతున్న 12 మంది ప్రైవేటు పాఠశాలకు గత ఏడాది వెళ్లిపోయారు. వారంతా వెళ్ళిపోగా ఆ పాఠశాలలో మొత్తం 44 మంది విద్యార్థులు ఉండగా ఈ ఏడాది 25 మంది పిల్లలు మాత్రమే ఆ చదువుతున్నారు. అయితే ప్రస్తుతం ఏడుగురు టీసీలు తీసుకొని ప్రైవేట్ స్కూలుకి వెళ్ళిపోయారు. స్కూలు క్యాచ్‌మెంట్ ఏరియాలో ఐదు సంవత్సరాలు పైబడిన వారు ఆరుగురు ఉంటే అందులో నలుగురు ప్రైవేటు పాఠశాల బాట పట్టారు. ప్రభుత్వ యూపీ స్కూల్లో మాత్రం ఒకటో తరగతికి ఒక అడ్మిషన్ వచ్చింది. దీనిపై ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు ఊరిలోఅడ్మిషన్ కొరకు తిరుగుతుండగా గత ఏడాది లాగా పాఠశాలను విలీనం చేస్తే పోయే కంటే ఇప్పుడే వచ్చే అమ్మ వడి నగదుకు రూ.6వేలు అదనంగా ఖర్చు పెడితే ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాల లోనే చదువు తారు. వారే బస్సు ఎక్కించుకొని పాఠశాలలకు తీసుకువెళ్లి సాయంత్రానికి బస్సులోనే తీసుకు వస్తారని తల్లిదండ్రులు తెలుపుతున్నారు. అదే సర్కారు బడిలో చేరిస్తే ఎప్పుడు విలీనం చేస్తారో ఒకవేళ చేస్తే ఇక్కడ నుంచి దాదాపు మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి మళ్లీ మూడు కిలోమీటర్లు నడిచి రావాల్సి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం గోట్టిపాడు జిల్లా పరిషత్ స్కూల్ కి వెళ్లే మార్గంలో లోతట్టు బ్రిడ్జిలు కూడా ఉన్నాయి. వరద ఉధతంగా పారుతుంది. కూలీ,నాలీ చేసుకునే మాపిల్లలకు ఏదైనా జరిగితే మాపరిస్థితి ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. విలీనం చేసినందువల్ల విద్యార్థులు చెల్లచెదురయ్యి పాఠశాల మూసుకునే పరిస్థితి వస్తుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. గనికపూడి పాఠశాల విలీనం కాక ముందు 102 మంది విద్యార్థలతో కళకలలాడేది. ఇప్పుడు 25 మంది విద్యిర్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో వెలవెలబోతుంది. చినకొండ్రుపాడు మెయిన్ పాఠశాలలో నాడు 200 మంది విద్యార్థులు ఐదుగురు ఉపాధ్యాయులతో పాఠశాల నేడు విలీనంతో ఒకటవ తరగతిలో నలుగురు అడ్మిషన్, రెండవ తరగతి 13 మంది మాత్రమే. అందులో కూడా ఒరిస్సా రాష్ట్రం నుంచి వలసలు వచ్చిన వారి పిల్లలు నలుగురు ఉన్నారు. వారికి తెలుగు మరియు హిందీ ఇంగ్లీషు ఏ భాషలో కూడా రావు. ఒరిస్సా మాత్రమే వచ్చు ఆ నలుగురు పిల్లలు తీసివేస్తే 13 మంది మాత్రమే ఆ పాఠశాలలో విద్యార్థులు చదువుతున్నారు. వారికి ఒక ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఆ పాఠశాల కూడా నాడు నేడు పేజ్ వన్ కింద లక్షల రూపాయలు ప్రభుత్వం వెచ్చించింది.

సిపిఎం నేత గంగాధరరావుకు ఘన నివాళి



గంగాధరరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెవి రాఘవులు తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏటుకూరి గంగాధరరావు గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదరి పాశం రామారావు కోరారు. గురువారం చినకాకాని గ్రామంలో ఏటుకూరు గంగాధరరావు మూడో వర్ధంతి సభ నాయకులు కె. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. తొలుత గంగాధరరావు విగ్రహానికి నాయకులు పాశం రామారావు, జెవి రాఘవులు, ఈమని అప్పారావు, యం.పకీరయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాశం రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను, పోలవరం ప్రాజెక్టు నిధులను ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందన్నారు. మతకలహాలతో ప్రజలమధ్య విభేదాలు సృష్టించే దానిలో భాగమే విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన లేకుండా సిలబస్ కాషాయికరణ చేస్తున్నారని, చరిత్రను మారుస్తున్నారని తెలిపారు. కక్ష సాధింపు ధోరణితో ప్రతిపక్షాలపై దాడి చేసేందుకు సిబిఐ, ఈడీలను వాడుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తలొగ్గి విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. రాజధానిని అభివృద్ధి చేయకుండా మూడుముక్కల ఆట ఆడుతుంది ఇది సరైనది కాదని కాదని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇళ్లపట్టాల సమస్య తీవ్రంగా ఉందని, పేదలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జే.వి .రాఘవులు మాట్లాడుతూ ఏటుకూరి గంగాధర్ రావు చిన్న కాకాని అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారని తెలిపారు. అలాగే మంగళగిరి ప్రాంతంలో సిపిఎం పార్టీ అభివద్ధికి కృషిచేశారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ గంగాధర్ యువజన , విద్యార్థి, రైతాంగ సమస్యలపై ఎనలేని కృషి చేశారని తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్యను, డ్రైనేజీ వ్యవస్థను, సిమెంట్ రోడ్లు



సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

పలు అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. ఎంటిఎంసిలో మండలంలోని గ్రామాలను విలీనం చేయడం ద్వారా పన్నులు పెరిగాయి కానీ, అభివృద్ధి చేయలేదన్నారు. కనీసం సమస్యను చెప్పుకోవడానికి కూడా లేకుండా చిన్న సమస్యకు కూడా మంగళగిరి పరిగెత్తాల్సిన పరిస్థితి వస్తుందని సచివాలయాలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఎస్ .చెంగయ్య, ఎం .రవి, నాయకులు జి. బాబు వరప్రసాద్, బి కోటేశ్వరి, కే .శివ శంకర్రావు ,వి. పూర్ణయ్య ఎం పకీరయ్య పాల్గొన్నారు.



వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

పాత మంగళగిరి శ్రీకృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమంలో సిపిఎం నేత ఏటుకూరి గంగాధరరావు మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏటుకూరి నాగసరోజ, గౌతమ్ సాయి, ఆశ్రమం ప్రతినిధి నందం జోగేంద్ర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే పడిగాపులు

బస్టాండ్‌లో కనీస వసతులు కరువు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఆర్టీసి బస్టాండ్ ఉన్నా కనీస వసతులు లేక పోవడంతో అవస్థలు తప్పడం లేదని ప్రయాణీకులు వాపోతున్నారు. బస్సు ఛార్జీలు పెంచడంలో ఉన్న శ్రద్ధ ప్రయాణీకుల బాగోగులు పట్టించుకోవడంలో లేదని మండిపడుతున్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన1981వ సంవత్సరంలో అప్పటి రోడ్డు రవాణా శాఖా మంత్రిగా ఉన్న కొణిజేటి రోశయ్య బస్టాండ్‌ను ప్రారంభించారు. అమరావతి, విజయవాడ గుంటూరుకు బస్టాండ్ నుంచి బస్సుల రాకపోకలు సాగుతుంటాయి. తాగు నీరు లేకపోవడం, మరుగు దొడ్లు సౌకర్యం అంతంత మాత్రంగా ఉండడంతో ప్రయాణీకులు బస్టాండ్‌కు వెళ్లేందుకు అయిష్టత కనబరుస్తున్నారు. వసతులు లేక పోవడంతో పాటు బస్సుల రాకపోకల వేళల సమాచారం తెలిపే కంట్రోలర్ కూడా లేక పోవడంతో బస్టాండ్ సమీపంలో ఉన్న గ్రంధాలయం సెంటర్ వద్ద రోడ్డు పై గంటల కొద్దీ నిలబడి బస్సుల కోసం వేచి చూడాల్చి వస్తోందని ప్రయాణీకులు వాపోతున్నారు. గంటలు గంటలు వేచి చూడాల్సి వస్తోందని కళాశాల, హైస్కూల్ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితం బస్టాండ్ నిర్మించడంతో శిథిలావస్థకు చేరింది. స్లాబ్ పెచ్చులు పెచ్చులుగా ఊడి కింద పడుతుండడంతో బస్టాండ్ లోకి వెళ్లాలంటే భయం వేస్తోందని ప్రయాణీకులు వాపోతున్నారు. నైట్ వాచ్ మెన్ లేకపోవడంతో రాత్రి వేళల్లో మహిళా ప్రయాణీకులు బస్టాండ్‌లో బస్సు కోసం వేచి ఉండేందుకు జంకు తున్నారు. ఆలనా పాలన లేకపోవడంతో బస్టాండ్ లోకి పశువులు వస్తున్నాయని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసి ఉన్నతాధికారులు బస్టాండ్ లో కనీస వసతుల కల్పన పై దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.



యథావిధిగా బస్సు సర్వీసు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి నుంచి తాడేపల్లి పట్టణం మీదుగా తిరిగే 20వ నెంబర్ సిటీ బస్సు యధావిధిగా కొనసాగుతుంది. గత రెండు నెలల నుంచి సిటీ బస్సులను ఆర్‌టిసి అధికారులు పట్టణంలోకి రాకుండా నిలుపుదల చేశారు. మున్సిపల్ అధికారులు పట్టణంలోని ఒకటో వార్డు చర్చి నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు వాటర్ పైప్‌లైన్ కోసం రోడ్డు తవ్వారు. తవ్విన రోడ్డును మరమ్మతు చేయకపోవడంతో అధికారులు బస్సులను నిలుపుదల చేశారు. నాలుగు రోజుల క్రితం 'తవ్విన రోడ్డు నిలిచిపోయిన బస్సులు' శీర్షికన ప్రజాశక్తి జిల్లా టబ్లాయిడ్‌లో వార్తా కథనం వచ్చింది. దీనిపై స్పందించిన ఆర్‌టిసి అధికారులు గురువారం నుంచి యధావిధిగా ఆర్‌టిసి బస్సులను నడుపుతున్నారు.



ఇరిగేషన్ ఎస్ఈకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు, రైతులు

9వ రోజుకు గుంటూరు ఛానల్ దీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ఛానల్ పర్చూరు వరకూ పొడిగించాలని కోరుతూ నల్లమడ రైతు సంఘం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు 9వ రోజుకు చేరాయి.గురువారం సీనియర్ సినీ కళాకారులు జంపని భాస్కరరావు, వారి బృందం పాల్గొని దీక్షలకు సంఘీభావం తెలియజేశారు. నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లారాజమోహన్ మాట్లడుతూ రైతుల విషయంలో ప్రభుత్వానికి చిన్నచూపు ఎందుకని వారు ప్రశ్నించారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించటానికి వెంటనే నిధులు విడుదల చేయాలనే డిమాండ్‌కు ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదని, ఉద్యమాన్ని తీవ్రతరంచేసి ప్రభుత్వం నిధులు కేటాయించటానికి మేము కూడా ఉద్యమంలో పాల్గొంటామని రామినేని వెంకట్రావు అన్నారు.ప్రగతిశీల విద్యార్థి సంఘ అధ్యక్షులు గనిరాజు పాల్గొని మద్దతు ప్రకటించారు. అదేవిధంగా సీపీఐ రెడ్ స్టార్ నాయకులు మన్నవ హరిప్రసాద్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా రైతులు ఉద్యమిస్తున్నా ప్రభుత్వ స్పందన లేకపోవటం సరికాదన్నారు. జాస్తి వీరయ్య చౌదరి మాట్లాడుతూ తాగు నీటికి సాగు నీటికి గుంటూరు ఛానల్ తప్ప మరొక ప్రత్యామ్నాయం లేదన్నారు. నిరసన దీక్షలో లావు చౌడేశ్వరి, కొమ్మినేని రత్నకుమారి, కోడూరి బాలసుందరి, చాగంటి సత్యహర్ష, కొమర్నేని రాకేశ్ , మొవ్వానవీన్, నూతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. దీక్షల అనంతరం ఇరిగేషన్ ఎస్.ఈకి వినతిపత్రం అందచేశారు.

40 మంది బృందంగా కోరితే ప్రత్యేక సర్వీసు

ఆర్టీసీ అధికారి రవికాంత్

ప్రజాశక్తి-తెనాలి



మాట్లాడుతున్న రవికాంత్

సిబ్బంది సమిష్టి భాగస్వామ్యంతో ఆర్టీసి ప్రతిష్టను కాపాడుకుందామని జిల్లా పౌరసంబంధాల అధికారి (ఆర్టీసి) ఎం.రవికాంత్ అన్నారు. తెనాలి డిపోను ఆయన గురువారం పరిశీలించారు. డిపో ఆదాయం, తదితర వివరాలను డిపో మేనేజర్ రాజశేఖర్ ద్వారా తెలుసుకున్నారు. ఇటీవలే నెల్లూరు నుంచి గుంటూరుకు బదిలీపై వచ్చిన ఆయన తొలిసారిగా డిపోను పరిశీలించారు. ఈ సందద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు అందించటమే ఆర్టీసి లక్ష్యమన్నారు. ప్రతి నెలా డయల్ యువర్ డిఎం నిర్వహిస్తు న్నామని, ప్రయాణీకులు తమ సమస్యలను నేరుగా డిపో మేనేజర్‌కే తెలియజేయవచ్చున్నారు. ఓ గ్రామం నుంచి 40మంది బృందంగా కోరితే ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. గుంటూరు నాన్ స్టాప్ సర్వీసుల రద్దుపై మాట్లాడుతూ వాటి స్థానంలో సాధారణ టిక్కెట్‌కు రూ.10 అదనంతో సింగిల్ స్టాప్ సర్వీసులు నడుపుతామన్నారు. బాపట్ల జిల్లా కేంద్రం అయినందున ఆ ప్రాంతానికి వెళ్లేందుకు ప్రజల అవసరాలకు అనుగుణంగా సర్వీసులు ప్రతిపాదిస్తున్నట్ల చెప్పారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. సమావేశంలో డిపో మేనేజర్ రాజశేఖర్ ఉన్నారు.

'ఆధార్'లో జిల్లా పేరు మార్పునకు ఇక్కట్లు!

- గెజిటెడ్ సంతకం నిబంధనపై విమర్శలు
- కొన్ని పంచాయతీల్లో ఆధార్ కేంద్రాలే లేవు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆధార్ కార్డులోని చిరునామాలో మార్పు చేసుకోవాలంటే తల ప్రాణం తోకకొస్తోందని పట్టణ, గ్రామ ప్రజలు చెబు తున్నారు. ఆధార్ కార్డులోని తమ చిరునామాలో జిల్లా పేరు మార్పు చేసుకోవాలంటే ఇబ్బందులు తప్పట్లేదని అంటున్నారు. రాష్ట్రంలో జిల్లాల సంఖ్య పెరగడంతో 13 జిల్లాలకు అదనంగా 14 కలిపి మొత్తం 27 కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గతంలో గుంటూరు జిల్లా పరిధిలో ఉన్న చిలకలూరిపేట ప్రస్తుతం పల్నాడు జిల్లా పరిధిలోకి వెళ్లింది. చిలకలూరిపేట నియోజకవర్గ పరి ధిలో జనాభా, ఓటర్ల లెక్క ప్రకారం 2.27 లక్షలు వున్నారు. ఓటర్లుగా నమోదు కాని ఆధార్‌కార్డులు కలిగిన వారి సంఖ్య సుమారు 50 వేల వరకు ఉంటుంది. నియోజక వర్గ స్థాయిలో మొత్తం 2.57 లక్షల ఆధార్ కార్డులు కలిగిన వారు ఉన్నారు.

ఈ నియోజకవర్గంలో మూడు మండ లాలు, 59 గ్రామాలు ఉన్నాయి. అయితే చిలకలూరిపేట మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో ప్రస్తుతం ఓటు హక్కు కలిగిన వారు 1.27 లక్షలు, ఓట్లు (హక్కు) లేకుండా ఆధార్ కార్డు కలిగిన వారు మరో 20 వేల మంది ఉన్నారు. వీరందరూ తప్పని సరిగా వారి చిరునా మాల్లో మార్పులు చేర్పులు చేసుకోవాలి. ఈ విషయమై అవగాహనా కార్యక్రమాలు కానీ, గ్రామాల్లో సభలు గాని నిర్వహించిన దాఖలాలు లేవు.ఇక్కడి నుంచి విదేశీ చదువుల కోసం వెళ్లే విద్యార్థులు తమ పాస్ పోర్టుల కోసం, సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌ల కోసం వెళ్లే అనేక మంది తీవ్ర ఇబ్బందులు చవి చూస్తున్నారు. ఆధార్‌లో అడ్రస్ మార్పు కోసం గెజిటెడ్ అధికారి సంతకం అనేది తప్పనిసరి నిబంధనగా ఉండటం తల నొప్పిగా మారిందనే విమర్శలు విని పిస్తు న్నాయి.

చిలకలూరిపేట పరిధిలోని కొన్ని గ్రామ పంచాయతీలలో ఆధార్ కేంద్రాలు లేవు. వీటన్నింటికి కలిపి పట్టణంలో ప్రస్తుతానికి 4 ఆధార్ కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిటీ యూనియన్ బ్యాం క్, పోస్ట్ ఆఫీస్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయాల్లో ఈ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో ఒక్కోసారి సర్వర్లు పని చేయవు. అప్పుడప్పుడు డౌన్ అవుతుంటాయి. ఇంకా కంప్యూ టర్ లు మొరాయిస్తుంటాయి. సాంకేతిక పరమైన లోపాలతో ప్రజల ఇక్కట్లు వర్ణనా తీతం. ఆధార్ అప్‌డేట్ కోసం తీసుకోవాల్సిన నియమ నిబంధనలు, అవసరమైన పత్రాల వివరాలను సూచించే బోర్డులు ఏ ఆధార్ కేంద్రంలోనూ కనిపించక పోవడం విడ్డూరం. ఇందుకు సంబంధించిన ఫారాన్ని నెట్ సెంటర్ లో డౌన్‌లోడ్ చేయించుకుని సంబంధిత గెజిటెడ్ అధికారి సంతకం కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని, అడ్రస్ మార్పు కోసం ఉన్నతాధి కారుల సంతకాలు ఎందుకు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదో వి ధంగా ఉన్నతాధికారి సంతకం చేయించుకుని, మార్పుల చేర్పుల వివరాలు నమోదు చేసి ఆధారం కేంద్రం వద్దకు వెళితే రూ.50 ఫీజుతో జరిగే ప్రక్రియకు రూ.300 బహిరంగంగానే వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గెజిటెడ్ అధికారుల సంతకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న, ఆధార్ కేంద్రాల పడిగాపులు కాస్తున్న వారి పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని కొత్తగా ఏర్పడిన జిల్లాల పే ర్లను ఆటో ముటేషన్ పద్ధతిన మార్పు చేయాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారుల సంతకంతో పనిలేకుండా చూడాలి

ప్రభుత్వమే ఆధార్ ఆడ్రస్సులు మార్చాలి లేదా వెంటనే ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచాలని, అన్ని సచివాలయాల్లో ఆధార్‌లో చిరునామాల మార్పునకు అనుమతి ఇచ్చి ఉన్నతాధికారుల సంతకంతో పని లేకుండానే అడ్రస్సులు మార్చేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. ఎటువంటి రుసుము లేకుండా పూర్తి అడ్ర స్సులు మార్చాలని, నిత్యం కూలి పనులకు వెళ్లే వారు వారి అడ్రస్సుల మార్పు చేసేందుకు వాలంటీర్లే చర్యలు తీసు కోవాలని కోరారు.



బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయుడు

ప్రజాశక్తి-పెదకూరపాడు

స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కాకాని వెంకటరమణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట రమణను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. వెంకట రమణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా నని చెప్పారు. విద్యార్థులు ఎదుగుదలకు ఉపాధ్యా యులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.

ప్రజాసమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - వినుకొండ



ఆర్భాటపు ప్రచారాలు మాని, ప్రజా సమస్యలు పరిష్క రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోనిఉప్పరపాలెం సచివాలయం వద్ద గురువారం బాధితులతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లా డుతూ సచివాలయంలో అర్జీలు తీసుకునే నాథుడే లేడని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లో విఫలం చెందారని, వినుకొండ నియోజకవర్గం లోని అనేక గ్రామాల్లో జగనన్న ఇళ్ల స్థలాలను ఇంకా అర్హులకు అందించలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఉప్పర పాలెంలో సుమారుగా 300 మంది పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఇళ్ల స్థలాలు రాక, మరికొందరికి వృద్ధాప్య, వితంతు పించన్లు లేక, ఇంకొందరికి రేషన్ కార్డులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పేదప్రజల సమస్యలు కనబడటం లేదా అని విమర్శించారు.



రీసర్వేలతో కాలయాపన చేయొద్దు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని మిగులు భూములు 150 ఎకరాలు ఎస్సి, ఎస్టీలకు పంపిణీ చేయాలని గత కొద్దికాలం నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినీకి, జిల్లా కలెక్టర్, మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ అన్నారు. గురువారం బోయపాలెంలోని బాధిత ఎస్సి, ఎస్టిల ప్రజల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ అధికారులు భూ రీ సర్వేల పేరుతోటి కాలయాపన చేయకుండా త్వరితగతిన పూర్తి చేసి,భూముల లెక్కులు తేల్చి ఎస్సీ, ఎస్టీలకు రెండు ఎకరాలు చొప్పున భూ పంపిణీ చేసే విధంగా కసరత్తు చేయాలన్నారు. అదేవిధంగా ఈనెలలో జరగ బోయే క్యాబినెట్ భేటి లో భూములు సంబంధిం చిన విషయమై మంత్రి రజిని చొరవ తీసుకొని బాధిత ఎస్సీ, ఎస్టీలకు తగిన న్యాయం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో వి. శ్రీనివాస్ నాయక్, ఆర్. శివా నాయక్, ఎడ్లూరి నాగేశ్వర రావు, ఎం.పాములు నాయక్,వి. శివా నాయక్, సుబ్బారావు, ఎం.బిగ్నునాయక్, వి.శేఖర్ నాయక్, ఎం.గోపి నాయక్, బి.గోపి నాయక్,వి. శేఖర్ నాయక్, వి. లక్ష్మణ్ నాయక్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులకు వేతనాలు అందట్లేదు

- ఉపాధి హామీ పనుల పరిశీలన
- జాబ్ కార్డుదారులను విచారించిన డ్వామా ఎపిడి



ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఎపిడి సురేంద్రకుమార్

ప్రజాశక్తి-కారెంపూడి

మండలంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేందర్ కుమార్, ఎంపిడిఓ జి.శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో జాబ్ కార్డు దారులు పనులకు వస్తున్నారా లేదా అని ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వ హిం చారు. ఒప్పిచర్లలో జరుగుతున్న పనుల వివరాలను ఎపిఓ ఏడుకొండలు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగాంజను అడిగి తెలుసు కున్నారు. గ్రామంలోని జాబ్ కార్డు కలిగిన ఉపాధి వేతన దారులు కార్యాలయానికి వెళ్లారు. తాము పనులు సక్ర మంగా చేస్తున్నామని, చేసిన పనులకు వేతనాలు ప్రభు త్వం నుండి సక్రమంగా అందడం లేదని, పూర్తి స్థాయిలో పంపిం చేలా చూడాలని ఎపిడిని కోరారు. ఇందుకు స్పం దించిన ఎపిడి వేతనాలు సక్రమంగా అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. గ్రామంలో పనులు సక్రమంగా జరుగు తుండ టంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసీ రవీందర్ నాయక్, టిఎలు వెంకయ్య, మీరావలి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



అనాధ శరణాలయంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-రాజుపాలెం

మండల ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురు వారం కొండమోడు పరి ధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాధ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వి.కృష్ణ కుమార్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవ సరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ ఆశ్రమంలోని చిన్నారులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా స్నానం తప్పని సరిగా చేయాలని, అన్నం తినే ముందు చేతుల్ని పరిశుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, ప్లేటు శుభ్రంగా సబ్బుతో శుభ్రపరచుకోవాలని,ఒకరి దుస్తులు మరొకరు ధరించొద్దని, తడి దుస్తులను వేసుకోకూడదని సూచించారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే స్థానికంగా ఉన్న ఆశా కార్యకర్తకు వెంటనే తెలియపరచాలని అన్నారు. కార్యక్రమంలో మండల హెల్త్ ఆఫీసర్ పి.జీవన వరప్రసాద్, ఆశ్రమ చైర్మన్ గరికపాటి శంకరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి. ప్రియదర్శిని ఎఎన్ఎం శారద, ఆశా కార్యకర్తలు సిహెచ్ సుజాత, డి. మరియమ్మ, ఎస్ కె ముంతాజ్ బేగం, కె.సైదమ్మ, ఆశ్రమం సూపర్‌వైజర్ షేక్ వలియాబి పాల్గొన్నారు.

'నిరుద్యోగ యువతకు వైసిపి మోసం'

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎఐవైఎఫ్

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తానని నమ్మ బలికి వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి నేడు ఇచ్చిన మాటను తప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో నిరుద్యోగ యువత బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని ఎఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని అన్నారు. ఈ మేరకు ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కలె క్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిఆర్ఓ వినా యకంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ సుభాని మాట్లాడుతూ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మాటిచ్చిన జగన్ మోసం చేశా రన్నారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నాసర్ మాట్లా డుతూ ఏపీపీఎస్సీ ద్వారా 4594 మాత్రమే భర్తీ ప్రభుత్వం చేసిందని, ఏపీపీఎస్సీ గ్రూప్ 1,2,4 తోపాటు ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్, ఇంజనీరింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ కళాశాల, విశ్వ విద్యాలయ అధ్యా పకులు, వంటి ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయ లేదన్నారు. ప్రాథమిక (ప్రిలిమ్స్), ప్రధాన (మెయిన్స్) పరీక్ష విధానం రద్దు చేసి ఒకే పరీక్ష నిర్వహించాలని కోరారు. ఏపీపీఎస్సీ , ఇతర ఉద్యోగ నియామక పరీక్షల ప్రశ్న పత్రాలు తెలుగును ప్రామాణికం చేసుకొని తయారు చేయడంతో పాటు వయోపరిమితి 45 ఏళ్లకు పెంచి ప్రతి జిల్లాలో ప్రభుత్వ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్య క్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఆనంద్, వాజ్య నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో నేడు 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని శాలివాహన నగర్ 1,2 సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరుకానున్నట్లు వినుకొండ తహశీల్దార్ కిరణ్ కుమార్ గురువారం తెలిపారు. జగ నన్న సురక్ష ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు. శుక్రవారం ఉదయం 9 గం టలకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొనాల్సిందిగా తహశీల్దార్ కోరారు.

సమస్యల పరిష్కార దిశగా 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

సమస్యల పరిష్కార దిశగా జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం మంగళగిరి నియోజకవర్గంలో విజయవంతంగా జరుగుతోందని అన్నారు. ప్రజా సమస్యలను గ్రామ వాలంటీర్లు గుర్తించి, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారదిశగా పనిచేస్తున్నారని అన్నారు. సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలకు దూరమైన వాళ్ళు ఈ జగనన్న కార్యక్రమం ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల తహశీల్దార్ ఎం నాగిరెడ్డి, వైసిపి మండల నాయకులు మున్నంగి వివేకానందరెడ్డి, గ్రామ నాయకులు మిరియాల రాంబాబు, అమర నాగయ్య, గడ్డం తాతారావు, బిరుదుగడ్డ విజయేందర్ రావు, నల్లపు ప్రదీప్,దొంతి రెడ్డి తిరుమలరెడ్డి, చాగంటి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. స్థానిక చంద్రబాబునాయుడు కాలనీ 1, 2 సచివాలయాల పరిధిలో, అలాగే నాజరుపేట 2, రామలింగేశ్వరపేట సచివాలయాల పరిధిలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలో లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్న వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం, కమిషనర్ ఎం.జస్వంతరావు, వైస్ చైర్మన్లు ఎ.నాగవేణి, ఎం.హరిప్రసాద్ పాల్గొన్నారు.



సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్



ధ్రువీకరణపత్రం అందజేస్తున్న సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండలంలోని అమీనాబాద్ పంచాయతి వేములూరు పాడులో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి, జగనన్న సురక్ష పథకం ద్వారా వారికి అందిస్తామని చెప్పారు. సచివాలయ సిబ్బంది జెసిఎస్ కన్వీనర్లు ,వాలంటీర్లు ప్రతి ఇంటికి తిరుగుతూ లబ్ధిదారులను గుర్తించి, వారికి ధ్రువపత్రాలనుఅందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి కె.రేనమ్మ, సర్పంచ్ కె. చిన్న, మండల పార్టీ అధ్యక్షుడు ఎం. శివరామిరెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అబీబుల్లా, అంజిరెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలారెడ్డి పాల్గొన్నారు



కుంచనపల్లిలో జగనన్న సురక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కె

ప్రజాశక్తి-పెదనందిపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం నాగులపాడు, అన్నపర్రు గ్రామాల్లో క్యాంపెయిన్ నిర్వహించినట్లు తహశీల్దార్ షేక్ మహ బూబ్ సుభాని తెలిపారు. పలు ధ్రువీకరణపత్రాల కోసం దర ఖాస్తు చేసుకున్న వారికి వాటిని మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా క్యాంపెయిన్ నిర్వహించి నప్పుడు ప్రజలు వినియోగించుకోవాలని కోరారు, సర్టిఫికెట్లు మంజూరైన వారికి మండల తహశీల్దార్ షేక్ మహబూబ్ సుభాని ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెదనంది పాడు జడ్పి టిసి కల్లూరి అన్నపూర్ణ, అన్నపర్రు ఎంపీటీసీ కల్లూరి నాగేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖాధికారి బి.సుధారాణి, ఆర్ఐ నాగమల్లేశ్వరరావు, నాగులపాడు సర్పంచ్ పి.శ్రీలక్ష్మి, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అన్నపర్రులో అర్హులకు సర్టిఫికెట్లు అందిస్తున్న తహశీల్దార్



రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి

రాజధాని ముఖద్వారమైన ఉండవల్లిలో గుంటూరు ఛానల్ రెగ్యులేటర్ దగ్గర నుంచి కొండవీటి వాగు వరకు 1.5 కిలోమీటర్లు తారురోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. సుమారు రూ.1.5 కోట్ల వ్యయంతో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు ఎమ్మెల్యే చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. త్వరగా రోడ్డు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇంజనీరింగ్ అధికారులు, ఎఇ కిషోర్‌రెడ్డి, వైసిపి నాయకులు ఇ.డేవిడ్‌రాజు, భాస్కరరెడ్డి, దంటు బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జునోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి-గుంటూరు

పశువులు, జంతువుల నుండి మానవులకు వ్యాపించే ప్రాణాంతకమైన జునోటిక్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన సభ్యులు విజ్ఞప్తి చేశారు. గురువారం అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో జునోసిస్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అవేర్‌నెస్ అధ్యక్షులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ఈ వ్యాధి కారకాలు బ్యాక్టీరియా, వైరస్, ప్యారసైట్స్‌గా పిలవబడే పరాన్న జీవులని, ఈ వ్యాధి గురించి అవగాహన పెంచుకోవటానికి జునోసిస్‌డే నిర్వహించుకుంటున్నామని చెప్పారు. జంతు సంక్రమిత వ్యాధుల్లో బ్రసెల్లోసిస్, రేబిస్, దొమ్మరోగం, ఎబోలా వైరస్, మలేరియా, స్వైన్‌ఫ్లూ, డెంగీ, హెచ్ఐవి, హెపటైటిస్ తదితరాలు ఉంటాయన్నారు. సీనియర్ ఫార్మసిస్ట్ కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ జంతుమాంసం, జంతువులు కొరికిన పండ్లు, జంతు స్పర్శ, సాధు జంతువులతో సహజీవనం చేయడం, దోమకాటు, ఈగలు లాంటి వాటి నుండి మానవులకు సక్రమిస్తాయన్నారు. లాలాజలం, రక్తం, మూత్రం, మలం వంటివి తాకడం ద్వారా జునోటిక్ వ్యాధులు వస్తాయన్నారు. ఇండియాలో తెలియకుండా చాలా మరణాలు జునోటిక్ వ్యాధుల వల్ల సంభవిస్తున్నాయని చెప్పారు. బి.బి.గుప్త మాట్లాడుతూ వన్యప్రాణులు, పెంపుడు జంతువుల పట్ల జాగ్రత్తగా ఉంటూ, ఆహారం కలుషితం కాకుండా చూసుకోవడం ద్వారా ఈ వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు కార్యక్రమంలో మురళీకృష్ణ, చంద్రయ్య ప్రసంగించారు.



మాట్లాడుతున్న అచ్యుత ఇందుశేఖర్

మల్లేశ్వర స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-తెనాలి

పెదకాకాని దుర్గా మల్లేశ్వర స్వామివారిని ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ గురువారం దర్శించు కున్నారు. ఆలయ సహాయక కమిషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యా దలతో ఆయనకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం తరపున న్యాయమూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ ఎ.శివశంకరరావు పాల్గొన్నారు.



జస్టిస్ వెంకటరమణ సత్కరిస్తున్న సహాయక కమిషనర్

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి-దుగ్గిరాల

పొగాకు ఉత్పత్తులకు యువత దూరంగా ఉండా లని దుగ్గిరాల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ రెహ మాన్ అన్నారు. యాంటీ టుబాకో డే ను పురస్కరించు కొని గురువారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లోని 7,8,9 తరగతి విద్యార్థులకు వ్యాసరరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను గురించి అవగాహన కల్పించామని, కౌమార దశలో ఉన్న పిల్లలను పొగ తాగడం, పొగాకు నమలడం, పొగాకు ఉత్ప త్తులకు దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు రెహమాన్ చెప్పారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు కె.శ్రీనివాసరావు, కె లక్ష్మీనారా యణ పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న వ్యాసరచన పోటీలో గెలిచిన విద్యార్థి



జగ్జీవన్‌రామ్‌కు నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి

మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని తాడేపల్లిలో ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్య క్షులు వల్లభనేని వెంకట్రావు, జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దాసు, పీటర్ పాల్, చిన్న పోతుల సుబ్బారావు, ఇట్టా భాస్కర్, ఎ.మురళీ, కె.మల్లేశ్వర రావు పాల్గొన్నారు. వైసిపి ఆధ్వర్యంలో సాయిబాబా గుడి వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాల సోమిరెడ్డి, ఇ.డేవిడ్‌రాజు, ఎం.వెంకటరామిరెడ్డి, ఎం.ప్రకాష్, రసూల్, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మూడో వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-తెనాలి

ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసేందుకు, టిడిపి రూపొందించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన 'భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం గురువారం స్థానిక మూడో వార్డులో నిర్వహించారు. వైసిపి నాలుగేళ్ళ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోస పోయారని, పెరిగిన నిత్యా వసరాలు, కూరగాయలు, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్యులు మనగలిగే పరిస్థితి లేదని ఇంటింటికి వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు డి.అనిత, బి.అరుణ, ఎ.వెంకటేశ్వరరావు, నాయకులు ఎం. కోటేశ్వరరావు, పి.రమ్య, కె.రమాదేవి, జి.ప్రసాద్, జగన్ పాల్గొన్నారు.



స్వర్ణకారులకు పనిముట్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో గురువారం షరాఫ్ బజార్‌లోని సొసైటీ కార్యాలయంలో పదిమంది స్వర్ణకారులకు పని ముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పి. అనురాధ మాట్లాడుతూ యువతకు ఆర్థికంగా బలపడే విధంగా ఉండేందుకు అవసరమైన వారికి ఆయా వృత్తుల మేరకు పనిముట్లను లోకేష్ అందజేస్తున్నారని అన్నారు. యువతకి ఉపాధి లేక గంజాయి బారిన పడి పెడమార్గం పడుతున్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నివాసానికి సమీపంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, టిడిపి నాయకులు ఆరుద్ర భూలక్ష్మి, దామర్ల రాజు, టి జానకి దేవి, కాంద్రు శ్రీనివాసరావు, మునగపాటి వెంకటేశ్వర రావు, కారంపూడి అంకమ్మరావు, సొసైటీ కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు, అధ్యక్షులు జి.నాగరాజు, ఎఎస్‌కె డాంగే, కోశాధికారి పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు



శ్రీరంగనాథ్‌ను అభినందిస్తున్న లావు రత్తయ్య

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉత్పల శ్రీరంగనాథ్‌కు విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. శ్రీరంగనాథ్ 'ఉమెన్ అండ్ నేచర్ :ఏ స్టడీ ఆఫ్ ద కాన్సెప్ట్ ఆఫ్ ఎకోఫెమినిజమ్ ఇన్ ద సెలెక్ట్ నోవల్స్ ఆఫ్ కమల మార్కండయ' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు వర్సిటీలోని ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ గోమఠం మోహనా చార్యులు గైడ్‌గా వ్యవహరించారన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన సందర్భంగా ఉత్పల శ్రీరంగనాథ్‌ను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు అభినందించారు.



జి పవన్ నాగసాయి



జి భార్గవి



పి రాజేష్



పి చరణ ధనుష్



పి కుమార్



వి హేమంత్

సిఏ ఫలితాల్లో

మాస్టర్‌మైండ్స్‌కు ఆలిండియా ర్యాంకులు

ప్రజాశక్తి-గుంటూరు :సిఏ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్‌కు ఆలిండియా ర్యాంకులు ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఏ ఇంటర్, సిఏ ఫైనల్ ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో 11వ ర్యాంకు, 19వ ర్యాంకు, 29వ ర్యాంకు, 32వ ర్యాంకు, 34వ ర్యాంకు, 37వ ర్యాంకు సాధించారని మాస్టర్‌మైండ్స్ విద్యా సంస్థల అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలియజేశారు. అంతేకాకుండా సిఏ ఇంటర్, సిఏ ఫైనల్స్‌లో మాస్టర్‌మైండ్స్ నుండి ఒక గ్రూపు కానీ, రెండు గ్రూపులుకానీ పాస్ అయిన వారు సుమారు 2వేల మంది ఉంటారన్నారు. ఇటువంటి ఫలితాలు సాధించి మాస్టర్‌మైండ్స్‌కు మంచి పేరు సాధించిన విద్యార్థులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఫలితాల సాధనకు సహకరించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.



తాడేపల్లిలో పోస్టర్ అంటిస్తున్న అంగన్వాడీలు

36 గంటల దీక్షలకు అంగన్వాడీలు సన్నద్ధం

10,11 తేదీల్లో కలెక్టరేట్ వద్ద కార్యక్రమం జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

వారు బడిలో చేరని పిల్లలను బడిలో చేర్పించి పాఠాలు చెబుతారు. పౌష్టికాహారం అందిస్తారు. అవసరమైతే వాల్‌పోస్టర్లు కూడా అందించి తమ పిడికిళ్లు బిగిస్తారు. ఈ నెల 10, 11 తేదీల్లో గుంటూరు కలెక్టరేట్ ముందు తమ డిమాండ్ల సాధన కోసం 36 గంటల పాటు సాగే రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని వాల్‌పోస్టర్‌ను తాడేపల్లిలో అంగడన్‌వాడీ కార్యకర్తలే స్వయంగా అంటించి సాటి వారికి స్ఫూర్తి కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కిరణ్మయి, హేమలత, యమున, బి.సుజాత, రుక్మిణి, జయశ్రీ, సరళ, పూర్ణిమ, అరుణ కుమారి, జయ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 10, 11 తేదీలలో గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెంగయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. తెలంగాణలో కంటే అదనంగా వేతనాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేతనాలు, సెంటర్ అద్దెలు వెంటనే చెల్లించాలన్నారు. అంగన్వాడీల సెంటర్ల నిర్వహణ కష్టంగా ఉందని, ఆన్‌లైన్ విధానం వచ్చాక అంగన్వాడీలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2017 నుండి టిఎ బిల్లులు ఇవ్వడం లేదని, పెట్టుబడి పెట్టి అంగన్వాడీ సెంటర్లను నడపాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఏ మాత్రం సరిపోదని, పెం చాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీలపై జరుగుతున్న రాజకీయ వేధింపులు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. తనిఖీల పేరుతో అధికారులు, రాజకీయ నాయకులు వేధింపులకు గురి చేయటం సరికాదని హితవు పలికారు. . మంగళగిరి సెక్టార్ పరిధిలో ఉన్న అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్, అంగన్వాడి యూనియన్ నాయకురాలు హేమలత, సునీత, బుజ్జి, మల్లేశ్వరి, సుజాత, హైని తది తరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చంగయ్య, అంగన్వాడీ నాయకులు

జిజిహెచ్‌లో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలకు సన్నద్ధం

ఆరోగ్య శ్రీ నిధుల వినియోగంకు అనుమతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అన్నిరకాల అవయవ మార్పిడి శస్త్ర చికిత్స లకు అనుకూలమైన వాతావరణం ఉందని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం ఆసుపత్రి లో గత నెల 26 వ తేదీన ఒక రోగికి గుండె ఆపరేషన్ చేసి విజయవంతం గా డిశ్చార్జీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం కింద పేద రోగులకు అద్భుతమైన అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలకు ఆసుపత్రి అనుకూలంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలు గల ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయని అందువల్ల రోగికి పైసా ఖర్చు లేకుండా ఎన్ని రోజులైనా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో అవయవాల మార్పిడి కోసం రోగులు దాదాపు రూ. 25 లక్షలు ఖర్చు పెడుతున్నారు. పేద రోగుల కోసం ఇలాంటి ప్రత్యేక శస్త్ర చికిత్సల కోసం నిధులు కేటాయించాలని వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబును కోరినట్లు ఆయన చెప్పారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించమని కృష్ణబాబు కోరినట్లు ఆయన తెలిపారు. కోవిడ్ రావడం వల్ల ఆపరేషన్ థియేటర్లు మూలన పడ్డాయని తిరిగి వాటికి పూర్వ వైభవం తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆరోగ్య శ్రీ పథకం కింద ఆసుపత్రిని బలోపేతం చేసేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు .గుండె ఆపరేషన్ పూర్తి అయి నవ్వుతు డిశ్చార్జి అవుతున్న రోగిని ఆయన అభినందించారు. కార్యక్రమం లో డాక్టర్ చంద్ర కుమార్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రామరాజు, డాక్టర్ పోలయ్య, రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ రామచంద్ర రాజు పాల్గొన్నారు.



గుండెకు శస్త్ర చికిత్సతో డిశ్చార్జిఅయిన రోగికి పండ్లు, బొకె అందిస్తున్న సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్యులు

జెడ్‌పి పాఠశాలను సందర్శించిన చైర్‌పర్సన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి : వట్టిచెరుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా గురువారం సందర్శించారు. విద్యార్థులకు ఉన్న వసతులను పరిశీలించారు. తొలుత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు తో నివాళులర్పించారు. అనంతరం హాస్టల్ లో వుండి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన ట్రంకు పెట్టెలు, ఒక ప్లేట్, గ్లాస్ లను వారికి బహుకరించారు. అదే పాఠశాల లో పని చేస్తూ బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులను ఆమె సన్మానించారు. తరువాత ఆర్‌బికే కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడారు. ఆర్‌బికే కేంద్రాల్లోని విత్తనాల శ్యాంపిల్స్‌ను పరిశీలించారు. తరువాత గ్రామంలో జగనన్న సురక్ష సభలోపాల్గొన్నారు. దరఖాస్తు దారులకు ధ్రువపత్రాలను అందచేశారు.





సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న సాక్స్ బృందం

తెనాలి ఆసుపత్రిలో సాక్స్ బృందం సమావేశం

ప్రజాశక్తి-తెనాలి

ఏపి సాక్స్ సిడిసి, విహెచ్‌ఎస్ బృందం గురువారం తెనాలి జిల్లా వైద్యశాలకు వచ్చింది. సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణితో సమావేశమై ఆసుపత్రిలో ఎయిడ్స్ హెచ్‌ఐవి బాధితుల కోసం ఉన్న ఏఆర్‌టి సెంటర్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై, త్వరితగతిన హెచ్‌ఐవి నిర్ధారణకు సంబంధించి ఓపిడిలో పరీక్షలు నిర్వహించే విధానంపై చర్చించారు. పరస్పరం అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో వైద్యశాల బృందం డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ తరుణ్, సిడిసి, విహెచ్‌ఎస్ నుంచి డాక్టర్ విజయరామన్, డిప్యూటి డైరెక్టర్ పి.వెంకట్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ చంద్రశేఖరన్, జిల్లా సూపర్‌వైజర్ జె.వీరాస్వామి పాల్గొన్నారు.

ఆర్ - 5 జోన్‌లో గృహ నిర్మాణాలను వ్యతిరేకిస్తూ..

ప్రధాని మోడీకి రాజధాని రైతుల లేఖలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలో ఆర్ - 5 జోన్‌లో సెంటు స్థలాలలో గృహ నిర్మాణాలను వ్యతిరేకిస్తూ రాజధాని రైతులు, మహిళలు ప్రధాని మోడీకి గురువారం లేఖలు రాశారు. ఆర్ - 5 జోన్ అంశం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ గృహ నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం రూ.705 కోట్లను కేటాయించడం సబబు కాదని లేఖల్లో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు రాజధానిని నాశనం చేస్తూ ఇంకోవైపు సెంటు స్థలం పంపిణీ చేయడం పేదలను మోసం చేయడమే నన్నారు. రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మీరే విచ్ఛిన్నం చేస్తారా.. అని ప్రధాని మోడీని ప్రశ్నించారు. కాగా రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న దీక్షలు గురువారంతో 1297 వ రోజుకు చేరాయి. తుళ్లూరు, వెంకటపాలెం, నెక్కల్లు, అనంతవరం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి బిల్డ్ అమరావతి - సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.

1299వ రోజు 'కనక దుర్గమ్మ దర్శనం' ...

అమరావతి మహోద్యమం ఆదివారం నాటికి 1300వ రోజుకు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందు 1299వ రోజు శనివారం రైతులు, మహిళలు విజయవాడ కనక దుర్గమ్మ దేవి, మంగళగిరి నరసింహ స్వామి దర్శనానికి వెళ్లాలని నిర్ణయించి నట్లు రైతు సమన్వయకమిటీ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, కాటా అప్పారావు, ఎ ఉమా మహేశ్వరరావు ప్రకటనలో తెలిపారు.



తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో ప్రధాని మోడీకి పంపుతున్న లేఖలను చూపుతున్న మహిళా రైతులు



అమ్మఒడి నిధులు జమవుతున్నాయి

ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో స్థానిక చేబ్రోలు మహాలక్ష్మి పుల్లయ్య ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు జగనన్న అమ్మఒడి నాలుగువ విడత పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ రావు (గిరి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధిని విద్యార్థులకు నాల్గవ విడత జగనన్న అమ్మవడిని అందజేశారు. అన్ని స్కూ ల్స్, కాలేజీల విద్యా ర్థుల తల్లుల ఖాతాల్లో అమ్మ ఒడి నిధులు జమవుతున్నాయని వివరించారు. అవినీతి, వివక్ష లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు. ప్రతి పేద మధ్య తరగతి తల్లులు తమ పిల్లలను బడికి పంపించేందుకే అమ్మ ఒడి పథకం కార్పొరేట్ స్కూల్‌లకు పోటిగా అంతర్జాతీయ స్థాయిలో పిల్లలతో పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విదేశాల్లో ఉన్నత చదువుల కోసం విద్యార్థులకు ఎక్కడ సీటు వచ్చినా రూ.కోటి 25 లక్షలు అందజేస్తున్నామని వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ ఉడుముల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.